సాక్షి




# ఎన్నాళ్లో వేచిన ఉదయం

పాతబస్తీ వాసుల మెట్రో రైలు కల నెరవేరబోతోంది. ఈ రూట్లో మెట్రో రైలు నిర్మాణ పనులకు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి ఫలక్‌నుమాలోని ఫారూక్‌నగర్ వద్ద శంకుస్థాపన చేశారు. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మైనార్టీ శాఖ సలహాదారు షబ్బీర్ అలీ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, మజ్లిస్ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నేతలు పలువురు పాల్గొన్నారు.